# ఈ పిల్లకు పెళ్ళవుతుంది !

## — జోడిసంట రామచంద్రమూర్తి

**చెల్లెళ్ళ పెళ్ళి చేయాలి !.... తమ్ముడికి చదువు చెప్పించాలి!....ఆ-లక్ష్యంతోనే-తను ఇంటర్ చదవగానే టైప్ పరీక్షకువెళ్ళి పాసయింది.... ఉద్యోగం సంపాదించుకుంది....వనజను కూడా మెట్రిక్ వరకూ చదివించింది.**

టైపుమిషను మీద కవరువేసి, బల్లమీద కాగితాలన్నీ డ్రాయరు సొరుగులో పెట్టి తాళంవేసి- గోడ గడియారం వైపు చూసింది భారతి

అయిదు కావటానికి ఇంకా అయిదు నిమిషాల వ్యవధి వుంది..

ఆఫీసునించి ఒక్కొక్కరే బయట పడుతున్నారు పూర్తిగా అయిదు గంటలు కానిదే-తనకెందుకో ఆఫీసు వదిలి వెళ్ళాలనిపించదు... అందుకే ఇంకా అలాగే కూర్చుండి పోయింది. హేండ్‌బ్యాగ్‌లోంచి కర్చీఫ్ తీసి ముఖం తుడుచుకుంది

పక్కసీట్లో మురళి ఇంకా రాస్తూనే వున్నాడు.

అప్రయత్నంగా అతని వైపు చూసింది భారతి!

ఆఫీసులో చేరి రెండునెలలు కాకపోయినా అందరిలోనూ అతను మంచి పేరు తెచ్చుకున్నాడు. పొద్దున్న ఆఫీసుకి అందరికంటే ముందు అతనే వస్తాడు... సాయంత్రం అయిదుగంటలు కాగానే బయటపడటం ఏరోజూనా తాను చూడలేదు...కష్టపడి పని చేస్తాడు

పాపం, అతనికి చిన్నతనంలోనే పోలియో వచ్చిందట! ఎడంకాలు చచ్చుపడిపోయింది. కుంటుతూ నడుస్తాడు. ఎప్పుడు పలకరించినా చిరునవ్వుతో సమాధానమిస్తాడు

అతని నవ్వు చూసినప్పుడు తనకెందుకో అసూయ కలుగుతుంది అంతహాయిగా తానెప్పుడయినా నవ్వగలిగిందా? అలా నవ్వగలగటం అదృష్టమో అవకాశమో, తనకు తెలియదు

ఉద్యోగాలలో కొంతశాతం - అంగవైకల్యం కలవారికి ప్రత్యేకంగా కేటాయించిన కారణంగా అతనికి ఆ ఆఫీసులో ఉద్యోగం వచ్చింది

గడియారం అయిదు గంటలు కొట్టింది.

"మీరింకా ఉంటారా?"---తను సీట్లోంచి లేస్తూ- మురళిని ప్రశ్నించింది భారతి

"అవునండీ!...మరికాసేపుంటాను!"— ఆదే నవ్వు...

"ఆఫీసులో పని ఎప్పుడూ ఉండేదేగా?.... హాయిగా ఇంటికెళ్ళి మీవాళ్ళతో కాలక్షేపం చేయచ్చుగా?" భారతికూడా-లేనినవ్వు తెచ్చిపెట్టుకుంటూ అడిగింది

"ఇంటిదగ్గర నాకోసం ఎదురుచూసేవాళ్ళెవరూ లేరండీ! ఈ ఊళ్ళో నేను ఒక్కణ్ణే రూమ్ తీసుకుని వుంటున్నాను" బదులు చెప్పి, తన పనిలో నిమగ్నమైపోయాడు మురళి

ఈ జవాబు భారతికి నచ్చలేదు. ఎలాంటి సమాధానం అతన్నించి కావాలనుకుందో- అది దొరక్కపోగా, ఆమెలో మరికొన్ని అనుమానాలు రేకెత్తాయి

అసలు అతనికి పెళ్ళయిందో లేదో? అయితే రెండునెలలయి ఈ ఊరొచ్చినా, ఒంటరిగా ఎందుకుంటున్నాడు? ఒకవేళ పెళ్ళాన్ని పుట్టింటికి పంపించాడా? అసలు పెళ్ళే కాలేదేమో? అయినా ఈ కుంటిమనిషిని ఎవరు పెళ్ళిచేసుకుంటారు? ఏమో ఎందుకు చేసుకోరూ? 'గంతకు తగ్గ బొంత' అని అలాంటివాళ్ళు ఎవరో దొరుకుతారు

అలా ఆలోచిస్తూనే ఆఫీసులోంచి బయటపడి రోడ్డు మీదకు వచ్చింది భారతి. బస్‌స్టాప్‌దగ్గర నిలబడి చుట్టూ చూసింది ఆ చూపుల్లో ఆశ కన్నా భయమే కనిపిస్తుంది. ఆత్రుత బదులు ఆందోళనే నిండి వుంటుంది

తాను బస్‌స్టాండులోకి వచ్చేసరికి దాదాపు ప్రతిరోజూ అతను ప్రత్యక్షమవుతాడు. అతను ఎక్కడ పని చేస్తాడో ఆమెకి తెలియదు జులపాలజుట్టు .. గులాబీరంగు కళ్ళద్దాల్లోంచి ఆకలిచూపులూ .. తనతోపాటే బస్సెక్కుతాడు అతనికంటే ముందే తను దిగిపోతుంది బస్సులో వున్నంతసేపూ కూడా అతను తననే చూస్తుంటాడు

ఎందుకో అతని చూపులంటే భారతికి వల్లమాలిన భయం

అందుకు కారణం లేకపోలేదు.

ఓ రోజు సాయంత్రం తను బస్‌స్టాప్‌లో నిలబడింది అతనూ అక్కడే వున్నాడు పది నిమిషాలు 'వెయిట్' చేసినా సిటీబస్ రాలేదు


కానీ- .

ఆ పదినిమిషాల్లోనే - ఆకాశంలో మబ్బులు పేరుకున్నాయి... అనుకోకుండా వర్షం ప్రారంభ

మైంది... సరిగ్గా అప్పుడే అటువైపు వెడుతున్న ఖాళీ ఆటోను పిలిచాడు అతను

ఆటోవచ్చి ఆగింది

"రండి! మిమ్మల్ని మీ ఇంటిదగ్గర డ్రాప్ చేసి వెడతాను?" అన్నాడతను ఆటోలో ఎక్కి కూచుంటూ.



అతను తీసుకుంటున్న చొరవకు తను ఆశ్చర్యపోయింది.

అంత వర్షంలోనూ తనకు ఒళ్ళంతా చెమటలు పోసేశాయి... ఏం బదులు చెప్పాలో తెలియక తెల్లబోయి చూస్తూంటే అతను మళ్ళీ అన్నాడు–

"ఫరవాలేదు రండీ! వర్షం ఇప్పట్లో తగ్గేలా లేదు!"

పైకి చూసింది తను...

నిజమే!

'ఆకాశంలో ఎటుచూసినా మబ్బులు... పది నిమిషాల్లో ప్రకృతి ఇంతగా మారిపోయిందేమిటో? వర్షం ఇలాగే పడుతూంటే తను ఎక్కవలసిన బస్సు వస్తుందో రాదో ఒకవేళ బస్సొచ్చి తాను అందులో ఎక్కినా కాలనీలో దిగింతర్వాత–మళ్ళీ ఇంటికెళ్ళాలంటే అరమైలు నడవాలి! అంతదూరం ఇంతవర్షంలో ఎలా నడవటం?...'

ఆ ఆలోచన రాగానే చటుక్కున ఆటో ఎక్కేసింది తను

"థాంక్స్"... చెప్పింది ఆటో కదిలిం తర్వాత

"నిజానికి థాంక్స్ నేను చెప్పాలి మీకు!"–అన్నాడతను కొంచెం ఆమెకు దగ్గరగా జరిగే ప్రయత్నంచేస్తూ.

తను బదులు చెప్పలేదు...

వర్షం ఎక్కువవుతోంది...

"నా పేరు సుధీర్! ఈ వూళ్ళో 'రామా టాకీసు' మాదే!"–పరిచయం చేసుకున్నాడు.

తను జవాబు చెప్పలేదు...

వర్షంలోకి చూస్తూండిపోయింది...

"మా థియేటర్లో లవ్‌స్టోరీ ఆడుతోంది... చూద్దాం వస్తారా?"–సిగరెట్ వెలిగించుకుంటూ అడిగాడు

అతని మాటల్ని పట్టించుకోలేదు... వర్షం లోకే చూస్తూండిపోయింది తను... వర్షం మరీ ఎక్కువైంది... ఉండి ఉండి మబ్బుల్లో మెరుపు తీగలు కళ్ళకు మిరుమిట్లు గొలుపుతున్నాయి

"మా థియేటర్లో పైన ప్రత్యేకించి ఓ 'ఏసీ రూం' వుంది. సినిమా చూసింతర్వాత ఆ రూమ్‌లో కూర్చుని వేడివేడిగా కాఫీకూడా తాగచ్చు!" ఏదో ఊహల్లో తేలిపోతున్నట్టుగా అన్నాడతను...

అప్పుడు తను మాట్లాడింది...కాదు అరిచింది!

"ఆటో! ఓసారి ఆపు!"

ఆటో ఆగిపోయింది... తను దిగిపోయింది..

వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా - ఆ వానలో తడుస్తూ వెళ్ళిపోయింది.. !

ఈ సంఘటన గుర్తుకొచ్చినప్పుడల్లా- తన సాహసానికి తానే గర్వపడుతుంది భారతి... ఒంటరిగా వయసులోవున్న ఆడపిల్ల కనిపిస్తే అల్లరిపాలు చేయాలనుకునే అలాంటి పోకిరీ మనుషుల మనస్తత్వాన్ని ఒక్కొక్కసారి తన దురదృష్టంతో బేరీజు వేసుకుంటుంది...

ఆమె ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ అంతలో బస్‌వచ్చి స్టాప్‌లో ఆగింది...ఎక్కువసేపు వెయిట్ చేయకుండా-తను కాలనీ వెళ్ళే బస్ వచ్చినందుకు ముచ్చటపడిపోతూ బస్ ఎక్కింది భారతి...

ఇంటికి చేరుకునేసరికి-పొద్దు బాగా వాలిపోయింది వీధి గదిలో కూర్చున్న వనజ-సన్నజాజి పూలు ముందు పోసుకొని మాల గుచ్చుతోంది...

"గిరిజ ఇంకా రాలేదా?"-లోపలకు వస్తూనే అడిగింది భారతి

"ఇంకా రాలేదక్కా!...ఇవాళ హిందీ క్లాసుందట!"-చెప్పింది వనజ.

చంద్రం పెరట్లో అరటి మొక్కలకు నీళ్ళు పోస్తున్నాడు

చీర మార్చుకుని-ఫ్లాస్కులో వున్న కాఫీ కొంచెం తాగి, వంట గదిలోకి నడిచింది భారతి. గంగబ్బా కుంపట్లో బొగ్గులు వేసింది...రేషన్ కార్డుమీద నెలకు పదిహేను లీటర్ల కిరసనాయిలు పోస్తారు...దాంతో ఇరవై రోజులు స్టౌ భోగం!...తర్వాత పదిరోజులూ బొగ్గుల కుంపటే శరణ్యం...

ఎందుకో బొగ్గులు అంటుకోవటం మానేశాయి

"తనలో కోరికలు అణగారి పోయినట్టే- బొగ్గుల్లో వేడెక్కే శక్తి తగ్గిపోయింది"-అనుకుంది భారతి

"అమ్మా...భారతి!"-అంతలోనే తండ్రి పిలుపు వినిపించటంతో చేతులు కడుక్కుని, హాల్లోకొచ్చి ఫ్లాస్కులో మిగిలివున్న కాఫీని కప్పులో పోసి తండ్రికిచ్చింది

"నర్సాపురం నుంచి వాళ్ళు ఉత్తరం రాశారమ్మా!"-కాఫీ తీసుకుంటూ అన్నాడు సుబ్బరామయ్య

'ఏం రాశారు?'-అని భారతి అడగలేదు. అయితే ఏం రాశాడో తండ్రి ఎలాగా చెప్తాడనే ఆశతో అక్కడే నిలబడింది...

"అనివార్య కారణాలవల్ల మనతో సంబంధం కలుపుకోవటం వాళ్ళకు వీలుపడటం లేదట!... అంత మాత్రాన మన వనజ వాళ్ళకు నచ్చలేదనీ, అందంగా వుండదని కాదట!"- అవతలి వాళ్ళమీద అక్కసు తనమీద తనకు కోపం-సుబ్బరామయ్య మాటల్లోనూ, ముఖ కవళికల్లోనూ కూడా కనిపించాయి.

భారతి మళ్ళీ వంటింట్లోకి వెళ్ళిపోయింది...



మొరుగుట

"మొరిగే కుక్క కరవదంటారు ఎందుకు?" అడిగాడు హరి.

"కరిచే సమయంలో మొరగలేదుగా..." అన్నాడు సూరి.

(ఎస్. డి. గిరి అనంతపూర్)

కుంపటి విసురుస్తూ-ఆలోచనలో పడిపోయింది!

వనజను చూసి వెళ్ళిన నర్సాపురం పెళ్ళివారు. తమతో ఎందుకు సంబంధం కలుపుకోలేమన్నారో -తాను అర్థం చేసుకోగలదు...

ఇదివరకు అమలాపురంవాళ్ళూ అలాగే అన్నారు.

'పెద్దమ్మాయికి పెళ్ళి చేయకుండా-రెండో పిల్లకు ఎందుకు చేస్తున్నారో?'-అది వాళ్ళందరికీ అనుమానం!

ఆ అనుమానాన్ని అవమానంగా తీసుకుంటాడే గాని-అవతలవాళ్ళకు అర్థమయ్యేలా చెప్పలేని అసమర్థత తండ్రిది!

అయినా, అందరిలాగా తానుకూడా ఎందుకు పెళ్ళి చేసుకోకూడదూ? అసలు తను ఉద్యోగం ఎందుకు చెయ్యాలి? తనకు కోరికలు లేవా? ఏమో? పరిస్థితులు తనను ఈ ఊబిలోకి లాగేశాయి.

భారతి కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి

కళ్ళముందున వన్నీ మసకమసగ్గా కనిపిస్తూ వుండే-ఆ కళ్ళవెనక గతమంతా స్పష్టంగా కదలసాగింది

పదిహేనేళ్ళకితంనాటి మాట!

భయంకరమైన క్యాన్సర్ వ్యాధితో మూడు నెలలు బాధపడిన తన తల్లి ఆ యింటి బాధ్యతనీ, పిల్లల భవిష్యత్తునీ, పెద్దకూతురై పుట్టినందుకు తన చేతిలో పెట్టి కన్నుమూసింది.

అప్పుడే తను నిర్ణయించుకుంది...ఆ బరువు బాధ్యతల్ని మనస్పూర్తిగా స్వీకరించింది

చెల్లెళ్ళ పెళ్ళి చేయాలి తమ్ముడికి చదువు చెప్పించాలి! ఈ లక్ష్యంతోనే-తను ఇంటర్ చదవగానే టైప్ పరీక్షకు వెళ్ళి పాసయింది ఉద్యోగం సంపాదించుకుంది. వనజను కూడా మెట్రిక్‌దాకా చదివించింది సంగీతం నేర్పించింది. గిరిజ పదో

కళ



క్లాసు పాసయి. హిందీ పరీక్షకు చదువుతోంది చిన్నది. శ్రద్ధగానే చదువుతున్నాడు

ఇవన్నీ తలచుకుని తను గర్వపడాలా? లేక పోతే తన మనసు చంపుకున్నందుకూ-కోర్కెల్ని అణచుకున్నందుకూ గుండెలు పగిలేలా ఏడ్వాలా?

కుంపటి విసురుతూంటే. బొగ్గులు చిటపట లాడుతూ నెరుసులు చుట్టూ పడుతున్నాయి.

ఓ నెరుసు వచ్చి- భారతి కంట్లో పడింది. ఆమె కళ్ళవెనక కదులుతున్న గతం తాలూకు ఆలోచనలు పుటుక్కున తెగిపోయాయి.

ఆ పాత ఆలోచనల స్థానంలో కొత్తకోరికలు ఊపిరిపోసుకున్నాయి ఏదో నిర్ణయానికొచ్చినట్టు హాయిగా ఊపిరి పీల్చుకుంది భారతి!

*  *

ఆ రోజు ఒకటో తారీఖు!

అందరికీ జీతాలు వచ్చేయి. ఆ సంబరంలో, అయిదు గంటలు కాకుండానే, ఆఫీసు నించి ఒక్కొక్కరే బయటపడుతున్నారు భారతికూడా తన టేబులుమీదనున్న కాగితాలు సర్దుకుంటూంటే-

"ఒక్క రెండు నిమిషాలు టైపు చేసుకోనిస్తారా?" అని అడిగాడు మురళి తన సీట్లోంచి లేచివస్తూ

"అలాగే! నేను చేయనా?" అడిగింది.

"ఫరవాలేదులెండి! మీకు శ్రమెందుకూ?" అంటూ అతను టైపు మిషన్ దగ్గర కూర్చుని, మనియార్డర్ ఫారంమీద అడ్రసు టైపు చేయటం మొదలు పెట్టేడు.

'తనకొచ్చిన జీతంలోంచి ఎవరికో మనియార్డరు చేస్తున్నాడు కాబోలు...ఎవరయి వుంటారు?'

తన అనుమానాన్ని తీర్చుకోవటానికి- అదే సమయం అనుకుంది భారతి

"మీ శ్రీమతికా?" అడిగింది.

"కాదండీ! మా నాన్నగారికి" టైపు చేస్తూనే జవాబిచ్చాడు.

అతని పని పూర్తికాగానే మిషన్‌మీద కవరు వేసేస్తూ—

"మీ నాన్నగారు ఏం చేస్తూంటారు?" అని ప్రశ్నించింది

"ఠని కూర్చుంటూంటారు!"—అతను నవ్వుతూనే సమాధానం చెప్పినా ఆ మాటల్లో ఏదో ద్వేషం కసీ వినిపించాయి ఆమెకు

"అంటే...రిటైరై పోయారన్న మాట!"—ఎలాగైనా తనకు కావలసిన సమాధానం రాబట్టటానికి కాదా ప్రయత్నిస్తోంది భారతి

"లేదండీ ఆఫీసులో లంచాలు తీసుకుంటున్న నేరానికి—ఆయన్ని ఉద్యోగంలోంచి సస్పెండ్ చేశారు...అప్పట్నుంచీ హాయిగా ఇంట్లోనే వుంటున్నారు ఆ పూట్నే మా అక్క సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తోంది...నేను ప్రతినెలా ఆయనకు వందరూపాయలు పంపుతూంటాను!"-

"మీ అక్కయ్యగారికి పెళ్ళయిందా?"—అడిగిన తర్వాత - అలా ఎందుకడిగానా'— అని బాధపడింది భారతి...' తనకు మహా అయింది కనక నా ఎదుటివారి గురించి తెలుసుకోటానికి

"మా ఇంట్లో మాకెవరికీ పెళ్ళి కాలేదు!" కాదుకూడా!... మేం నలుగురం అన్నదమ్ములం ఒక్కతే ఆడపిల్ల! మా అందరికంటే పెద్దది! పుట్టుకతోనే అవకరంతో పుట్టింది! నా సంగతి సరేసరి! చిన్నప్పుడే పోలియోవచ్చింది..."

అతనివైపు జాలిగా చూస్తూండిపోయింది భారతి

రెండు క్షణాల తర్వాత మురళీ మళ్ళీ అన్నాడు.

"తనకొచ్చే జీతంతో మా అందర్నీ పోషించటం కష్టమైతే మా నాన్న అడ్డదారులు పట్టేరు ఎవరిదగ్గరో లంచం తీసుకుంటూంటే పట్టుకున్నారు ఉద్యోగంలోంచి సస్పెండ్ చేశారు!"- నిట్టూర్చాడు

ఏం మాట్లాడాలో తెలియని భారతి-"అయ్యో పాపం!" అని మాత్రం అనగలిగింది

"ఎందుకండీ జాలిపడ్తారు? ఆయన అంతటి అవినీతికి పాల్పడ్డాడు కనుకనే శిక్ష అనుభవించాడు... 'ఎందుకు చేశావ్ నాన్నా- ఈ పాడు పని' అని అడిగితే' మిమ్మల్ని కన్నందుకు పోషించాలి కనుకా'-అంటాడు మేమేం మమ్మల్ని కనమని ఏడ్చామా?... అక్కడెక్కడో వస్తూరులో వైద్యం చేయిస్తే నా కాలు బాగవుతుందని నా చిన్నప్పుడే-ఎవరో సలహా ఇచ్చారట!...

కాని ఆయన వింటేనా? కన్నాడు... గానీ వదిలేశాడు!" మురళి మాటలు ఆవేశంగా వున్నాయి... దాచుకోవాలని ఎంతగా ప్రయత్నిస్తున్నా అతని కళ్ళల్లో నిలిచిన కన్నీటిని భారతి గమనించకపోలేదు.

"క్షమించండి! అనవసరంగా మా గొడవంతా చెప్పి- మీకు విసుగు కలిగించాను!" అన్నాడు తలవంచుకుని...

"లేదు!... మీరు చెప్పిందాట్లో ఎన్నో జీవిత సత్యాలున్నాయి... కర్మసిద్ధాంతాల్ని పట్టుకుని ప్రాకులాడకుండా మన బ్రతుకుల్ని మనమే బాగుచేసుకోవచ్చునని-మీ అనుభవాల ద్వారా తెలుసుకోగలిగేను!" అంది భారతి...

"మీరనేదేమిటో నాకర్థంకాలేదు!" అయోమయంగా ఆమెవైపు చూశాడు మురళి....

"మీకు భ్యంతరం లేకపోతే అలా పార్కుకి వెళ్ళి మాట్లాడుకుందాం.. వస్తారా?" అడిగింది.



## ఎలా ?

"స్వీట్ షాపులో ఉద్యోగం ఎలా పంపోయిందావురా?" అడిగాడు అప్పన్న. వెంకన్నని.

"ఏవుందీ; సుగర్ కంప్లయింట్ వుందని చెప్పా..." అన్నాడు వెంకన్న.

-యు. వరదరాజా (పొన్నూరు)

ఉద్దేశ్యం




*శోభ*

మురళీ మాట్లాడలేదు

"మీకేమైనా అభ్యంతరమా రావటానికి?" మళ్ళీ అడిగింది...

"అభ్యంతరం అని కాదండీ! మనిద్దరం అలా పార్కుకి వెళ్ళి కూర్చుంటే... నా సంగతెలావున్నా - చూసినవాళ్ళు మీ గురించి ఏమైనా అనుకోవచ్చు!" సందేహిస్తూనే చెప్పాడు

అతని సంస్కారానికి భారతి మనసులోనే పొంగిపోయింది.

"మా థియేటర్లో 'లవ్‌స్టోరీ' ఆడుతోంది - చూద్దాం వస్తారా?" అంటూ ఒకప్పుడు తన వెంటబడిన సుధీర్ గుర్తుకొచ్చాడు ఆ క్షణాన... అతని ముందు మురళీ హిమాలయాల ఎత్తులో మహోన్నత వ్యక్తిగా కనిపించాడు...

"పోనీ... ఇక్కడే మాట్లాడుకుందాంలెండి!" అంటూ మరో కుర్చీని అతనికి ఎదురుగా లాక్కుని కూర్చుంది.... ఆమె ప్రవర్తన అతనికి వింతగా తోచింది...

"మీరు.. మీరు పెళ్ళెందుకు చేసుకోలేదు?" అడిగింది భారతి - అతని కళ్ళల్లోకి చూడలేక చూస్తూ

"చెప్పానుగా! ఈ కుంటివాణ్ణి కట్టుకుని ఎవరు సుఖపడతారు చెప్పండి? - అన్నాడు మురళీ నవ్వుతూ...

"కుంటితనం మీ కాలుకేకానీ - మనసుకి లేదుగా!"

"మీరనేదేమిటో నాకు అర్థం కావటంలేదు!"

మీకిష్టమైతే ఒక ఇంటివాళ్ళమయితే - సుఖపడగలమంటారా?" ఈసారి అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూనే ప్రశ్నించింది.

ఉలిక్కిపడ్డాడు మురళి...

"మీరు... మీరు నన్ను పెళ్ళిచేసుకుంటారా?"

కాదు... మీరే నన్ను పెళ్ళిచేసుకుంటారు! అభ్యంతరమా?"

"అభ్యంతరం కాదు! అదృష్టం అనుకుంటాను!" ఆనందం ఆశ్చర్యం అతని మాటల్లో ప్రతిధ్వనించాయి.

మురళీ తన అభిప్రాయాన్ని చెప్పగానే - భారతికి ఎక్కడలేని సిగ్గూ ముంచుకొచ్చింది... మరి క్షణంసేపు అక్కడ వుండలేక - గబగబా బయటకు నడిచింది...

ఆమె వెళ్ళినవైపే ఆశ్చర్యంగా చూస్తూండిపోయాడు మురళి...



## ఏడుపు ?

"దాన్నలా ఏడిపించకపోతే... అడిగింది ఇచ్చేయరాదండీ?" అంది సుబ్బలక్ష్మి వంటగదిలోంచి.

"అడిగింది ఇచ్చా... అందుకే ఏడుస్తోంది" అన్నాడు సుబ్బారావు.

"ఏమడిగింది?"

"పచ్చిమిరపకాయ" అన్నాడు సుబ్బారావు.

-నూతన్ (గుంటూరు)

ఆ రాత్రి భారతికి నిద్రపట్టలేదు కలత నిద్రలో ఎన్నో కలలు! ఆ కలల్లో తానూ, మురళీ పీటలమీద కూర్చుని వనజ పెళ్ళి చేస్తున్నారట!!

✱


# రోజంతా తుమ్ముతూ గడపకండి



జలుబు వల్ల ఒక మంచి రోజును పాడవనివ్వకండి. ముక్కు కారడం, ఛాతీలో కఫం మరియు తలభారం. ఇవన్నీ జలుబు లక్షణాలు. మీరు బాధపడుతారు. ఒక మంచి రోజు పాడవుతుంది. మరి అలాంటప్పుడు తెలివైన పని ఎందుకు చేయకూడదు? కోల్డరిన్ వాడి చూడండి. ఇది ప్రత్యేకంగా తయారు చేయబడిన జలుబు బిళ్ళ. ఎంతో అనుకూలమైనది. ఎంతో ఉపశమనం ఇస్తుంది.

**జలుబుతో బాధ పడటం ఎందుకూ?**
**కోల్డరిన్ తీసుకోకూడదూ?**




CASBC-111-124 TEL